క్లుప్తంగా

14 మద్యం బాటిళ్లు స్వాధీనం

సింగరాయకొండ: మండలంలో బెల్టుషాపులపై మంగళవారం దాడి చేసి 14 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకొని ఇద్దరిని అరెస్టు చేసినట్లు ఎస్సై బి.మహేంద్ర తెలిపారు. సోమరాజుపల్లి సాదం కొండయ్యను అదుపులోనికి తీసుకొని అతని వద్ద 8 మద్యం బాటిళ్లు, పాకల రోడ్డులోని జంక్షన్ వద్ద బలగాని జాలమ్మను అదుపులోకి తీసుకొని 6 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు. ఏఎస్సై షేక్ మహబూబ్ బాషా, షేక్ యాస్మిన్, కానిస్టేబుల్ శివకుమారి పాల్గొన్నారు.

విద్యార్థులకు పోటీలు

టంగుటూరు: జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. గ్రంథపాలకుడు గుమ్మడి వర్ధనరాజు దివంగత ప్రధానమంత్రి ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు నిర్వహించి స్వీట్లు పంపిణీ చేశారు.

హనుమంతునిపాడు: విద్యతో పాటు క్రీడలు ఎంతో అవసరమని హెచ్ఎం బొప్పరాజు సుబ్బారావు, గ్రంథపాలకుడు అహ్మద్ షరీఫ్ అన్నారు. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా దివంగత ప్రధాని ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకొని నివాళులర్పించారు. అనంతరం బాలికలకు పోటీలు నిర్వహించారు.

షిర్డీ సాయి మందిర్‌లో రజతోత్సవాలు

సింగరాయకొండ: స్థానిక షిర్డీ సాయి మందిర్ లో మంగళవారం రజతోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. సామూహిక విష్ణు సహస్రనామ స్తోత్రం, సాయి చాలీసా, కనకధార స్తోత్ర పారాయణం, పుష్పార్చన నిర్వహించారు. సాయంత్రం పల్లకిసేవ, కర్పూర యజ్ఞం, కోలాటం కనులపండువగా సాగాయి. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నేడు విద్యుత్ అదాలత్

కనిగిరి రూరల్: పట్టణంలోని విద్యుత్ శాఖ కార్యాలయంలో ఈ నెల 20వ తేది బుధవారం విద్యుత్ అదాలత్ నిర్వహించనున్నట్లు ఏడీఈ ఉమాకాంత్ తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు విద్యుత్ వినియోగదారుల సదస్సు జరుగుతుందన్నారు. విద్యుత్ వినియోగదారులంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పాఠశాలకు ల్యాప్‌టాప్ అందజేత

సీఎస్‌పురం(పామూరు): స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు పూర్వ విద్యార్థి నాట్స్ అధ్యక్షుడు పి.మదన్‌మోహన్ సమకూర్చిన ల్యాప్‌టాప్‌ను ఆయన తండ్రి ఉపసర్పంచ్ పి.నరసయ్య ద్వారా ఎంఈఓల చేతులమీదుగా హెచ్ఎం షేక్.ఖాదరున్నీసాబేగంకు అందజేశారు. యూటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి షేక్.పాదుషా, సీఆర్‌పి వి.సతీష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోండి

కనిగిరి రూరల్: ఆర్టీసీ సంస్థ సేవలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆర్టీసీ డీఎం మహ్మద్ సయాన బేగం అన్నారు. స్థానిక డిపోలో పంచారామ క్షేత్రాలకు వెళ్లి దర్శించుకుని తిరిగి మంగళవారం కనిగిరి వచ్చిన ప్రయాణికులతో మంగళవారం లక్కీ డిప్ నిర్వహించారు. అనంతరం రిజర్వేషన్ సీట్ల ప్రకారం లాటరీ తీసి ప్రయాణికులకు ప్రోత్సాహక బహుమతులు అందచేశారు. అనంతరం గ్రూప్ కోఆర్డీనేటర్‌ను ఘనంగా సన్మానించారు. అసిస్టెంట్ మేనేజర్ ఏవీ రమణమ్మ, ప్రసాద్, ప్రజా రవాణ శాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

హనుమంతునిపాడు: సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందుస్తు జాగ్రత్తలు తీసుకుంటూ అప్రమత్తంగా ఉండాలని మెడికల్ అధికారి దార్ల సందీప్‌కుమార్ అన్నారు. మండలంలోని రామాయిపల్లిలో వైద్య శిబిరం నిర్వహించారు. సీహెచ్ఎం కేవీ. చెన్నయ్య, సూపర్‌వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశాలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శి తీరుపై నిరసన

టంగుటూరు: పంచాయతీ కార్యదర్శి హరిబాబు దుర్భాషలాడి దురుసుగా ప్రవర్తిస్తున్నాడని అటెండర్ చెంచయ్య మంగళవారం కార్యాలయ ఆవరణలో నిరసనకు దిగాడు. కార్యాలయానికి జనన ధ్రువీకరణ పత్రాల కోసం వచ్చే వారి నుంచి నగదు వసూలు చేస్తున్నారని పంచాయతీ కార్యదర్శి..అటెండర్‌ను దుర్భాషలాడాడు. దీంతో అటెండర్ చెంచయ్య విషయాన్ని సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లాడు. అనంతరం కార్యాలయ ఆవరణలో కూర్చొని నిరసన వ్యక్తం చేశాడు.

బంగారు బాల్యాన్ని సంరక్షించాలి

పీసీపల్లి: నేటి బాలలే రేపటి మన దేశ భవిష్యత్ అని బాలల ఉజ్వల భవిష్యత్‌కు నాంది పలకాలని, వారి హక్కులను కాపాడాలని ఎంపీడీఓ ప్రభాకర్‌శర్మ, ఎంఈఓలు సంజీవ్, ఆర్ శ్రీనివాసులు, సీడీపీఓ సరోజినీ అన్నారు. మండలంలోని పెద యిర్లపాడు జెడ్పీహెచ్ హైస్కూల్లో ప్రధానోపాధ్యాయుడు షేక్ అబ్దుల్ సుభాన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ బాల కార్మిక లేని ప్రకాశంగా తీర్చిదిద్దాలన్నారు. బాల్య వివాహాలు ఎక్కువగా అబ్బాయిల కంటే ఆడపిల్లల్లోనే జరుగుతున్నాయన్నారు. బాల్య వివాహాలపై అవగాహన కల్పించడం ద్వారా నివారించవచ్చన్నారు. బాల్య వివాహాలు జరుగుతున్నప్పుడు చైల్డ్ లైన్ 1098 గానీ, పోలీసులు, ఐసీడీఎస్‌లకు సమాచారం ఇవ్వాలన్నారు. ఎంపీటీసీ మైల రవణమ్మ, సర్పంచ్ పోలం లక్ష్మీదేవి, అంగన్వాడి కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు

మద్యం అమ్మకాల్లో కోల్డ్ వాబార్

- టీ కొట్టు లాగా ఉదయాన్నే తెరుస్తున్న బార్‌షాపు..
- మాకో న్యాయం.. వారికో న్యాయమా అంటూ మద్యం లైసెన్సీ రగడ
- ఎక్సైజ్ శాఖ కమిషనర్‌కు కొందరు వ్యాపారుల ఫిర్యాదు..?


బార్‌అండ్ రెస్టారెంట్‌లో ఉదయం 7.35 గంటలకే మద్యం అమ్మకాలు

కనిగిరి రూరల్:

కనిగిరిలో మద్యం వ్యాపారుల మధ్య కోల్డ్ వార్ నడుస్తోంది. సినిమాలో పాట లాగా ×పగలైనా ఓకే.. రాత్రి అయినా ఓకే.₹ అన్న రీతిలో కనిగిరి బార్ అండ్ రెస్టారెంట్‌లో మద్యం అమ్మకాలు చేస్తుండటంతో నూతన మద్యం లైసెన్సీలు రగిలి పోతున్నారు. తమ మద్యం దుకాణాలకు ఓ నిబంధన, బార్ రెస్టారెంట్‌కు ఓ నిబంధనా అంటూ నూతన లైసెన్సీ పొందిన వ్యాపారులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసేందుకు సిద్ధమవుతున్నారు. అయితే మద్యం వ్యాపారులంతా అధికార పార్టీకి చెందిన వారే కావడంతో రచ్చకెక్కకుండా అంతర్గతంగా నివురు గప్పిన నిప్పులా లోలోపల వివాదం రాజుకుంటుంది.

ఓ వైపు భయం.. మరో వైపు ఆక్రోశం

మద్యం పాలసీలో నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో 25 మద్యం షాపులు కేటాయించారు. కనిగిరి మున్సిపాలిటీలో 6, రూరల్‌లో 3, పామూరులో 4, సీఎస్‌పురంలో 2, పీసీపల్లిలో 2, వెలిగండ్లలో 2, హనుమంతుని పాడులో 2 మద్యం షాపులున్నాయి. అందులో కనిగిరి పట్టణంలో ఆరు షాపులన్నీ అధికార పార్టీ వారికి చెందినవే. అయితే నూతన మద్యం పాలసీ నిబంధనల ప్రకారం ఉదయం 10 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు మద్యం లైసెన్సీ షాపుల విక్రయాలు చేయాలి. బార్ రెస్టారెంట్‌లో కూడా ఉదయం 10 నుంచి రాత్రి 11 వరకు అమ్మకాలు చేయవచ్చు. బార్‌కు రాత్రి వేళ ఒక గంట అదనంగా ఉంటుంది. అయితే కనిగిరిలో ఉన్న బార్ అండ్ రెస్టారెంట్‌లో ఉదయం 6 గంటల నుంచే టీ కొట్టును తెరిచినట్లు బార్ షాపు తెరిచి మద్యం విక్రయాలు చేస్తున్నారు. ఇదెక్కడో ఊరికి దూరంగా ఉందనుకుంటే పొరపాటే.. నిత్యం వేలాది మంది జనావాసాలు తిరుగుతూ హైవే రోడ్డుకు పక్కనే పట్టణ నడిబొడ్డులో ఉంటుంది. ఉదయం 6 గంట నుంచి 10 గంటల లోపు మద్యం రూ. లక్ష నుంచి రూ.1.50 లక్షల వరకు వ్యాపారం జరుగుతున్నట్లు మద్యం వ్యాపారుల అంచనా. నిబంధనలకు గాలికొదిలేసి ఉదయం 6 గంటల నుంచే బార్‌లో మద్యంవిక్రయాలు చేస్తున్నా అధికారులు ఎందుకు పట్టించుకోవడంలేదని ప్రశ్నిస్తున్నారు. బార్ రెస్టారెంట్‌లో ఎమ్మార్పీ కంటే అదనంగా తీసుకున్నా.. మద్యం ప్రియులకు ఎక్కడా మద్యం దొరకని పరిస్థితి కావడంతో కొనుగోలు చేస్తున్నారు. బార్‌కు బయట వైపు షట్టర్ క్లోజ్ చేసి.. లోపల వైపు షట్టర్ తీసి సిట్టింగ్ ఏర్పాటు చేసి యథేచ్ఛగా అమ్మకాలు చేస్తున్నారు. అయితే దీనిపై లైసెన్సీ వ్యాపారులు ఎక్సైజ్ శాఖాధికారులకు ఫిర్యాదు చేస్తే ఎక్కడ తమను టార్గెట్ చేస్తారేమోనన్న భయంతో వెనుకడుగు వేస్తున్నారు. దీనికి తోడు బార్ నిర్వాహకుడిగా అధికార పార్టీ అండదండలు ఉన్నాయి. లోకల్‌గా కాకుండా ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది.

గతంలోనూ ఫిర్యాదులు..

అయితే ఈ బార్ అండ్ రెస్టారెంట్ యాజమాన్యానికి ఆబ్కారీ శాఖలోని కొందరు అధికారుల అండ మెండుగా ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. గతంలో కూడా ఈ రెస్టారెంట్ భారీగా ఫిర్యాదులు వెళ్లాయి. అధికారులను మేనేజ్ చేసి తప్పించుకున్నట్లు విమర్శలున్నాయి.


మాట్లాడుతున్న డాక్టర్ ఆదిమూలపు సురేష్

పార్టీ బలోపేతానికి సమష్టి కృషి

- మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ పీఏసీ సభ్యుడు డాక్టర్ ఆదిమూలపు సురేష్

సింగరాయకొండ: నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి సమష్టి కృషి జరిగేలా నూతన కమిటీలను ఎంపిక చేస్తామని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ పీఏసీ సభ్యుడు డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. స్థానిక పార్టీ క్యాంపు కార్యాలయంలో మంగళవారం పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్‌లో మొదటి వారంలో కొండపిలో నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం నిర్వహిస్తామన్నారు. సమావేశానికి పార్టీ జిల్లా అధ్యక్షుడు, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు. సమావేశంలో ఆరు మండలాల నూతన కమిటీలను ఎన్నుకుంటామని తెలిపారు. నాయకులు, కార్యకర్తల అభీష్టం మేరకే మండల కమిటీల ఎంపిక చేస్తామని, రహస్యంగా మాత్రం జరగదని ఆయన వివరించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షునిగా పవన్‌కళ్యాణ్

కనిగిరి రూరల్: అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్ ప్రకాశం జిల్లా) అధ్యక్షునిగా కనిగిరికి చెందిన సీహెచ్ పవన్ కళ్యాణ్ ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. మంగళవారం పొదిలిలో జరిగిన జిల్లా మహాసభల్లో జిల్లా అధ్యక్షునిగా పవన్ కళ్యాణ్ ఎన్నికైనట్లు తెలిపారు. జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎస్‌కే సబీహా, జిల్లా సహాయ కార్యదర్శిగా జి. సురేష్, జిల్లా కౌన్సిల్ సభ్యులుగా తాహిద్, ఇర్ఫాజ్, భాగ్య, దీక్ష రూతు, దేవ కృపలను ఎన్నుకున్నారు. అనంతరం స్థానిక కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తామన్నారు. సంఘ అభివృద్ధికి పూర్తి స్థాయిలో కృషి చేస్తానని తెలిపారు. విద్యా రంగ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం చెందిందన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన అవసరం

కొండపి: సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సీఐ సోమశేఖర్ అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలపై మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యక్తిగత వివరాలు, బ్యాంకింగ్ వివరాలు అపరిచితులతో పంచుకోవద్దని సూచించారు. ఫోన్లలో ఓటీపీ, ఓఎల్ఎక్స్, పేటీఎం, గూగుల్ పే, ఫోన్ పే,కేవైసీలను అప్డేట్ చేయమని వచ్చే మెసేజ్ లకు స్పందించకూడదన్నారు. సైబర్ క్రైమ్ గురైన వెంటనే ఫిర్యాదు చేస్తే డబ్బులు రికవరీ చేసే అవకాశం ఉంటుందన్నారు. ఇటీవల కాలంలో మహిళలు, పిల్లలను టార్గెట్ చేసుకొని సైబర్ నేరాలు పెరుగుతున్నాయని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల మంచి నడవడికతో ఉండాలన్నారు. విద్యార్థులు రాష్ డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు. మహిళల చట్టాలు, విద్యార్థులు సమాజంలో ఎలా జీవించాలని అంశాలపై అవగాహన కల్పించారు. ఎస్ఐ ప్రేమ్‌కుమార్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సీఐ సోమశేఖర్

పీసీపల్లి: సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ఎస్సై జి.కోటయ్య అన్నారు. మంగళవారం స్థానిక కస్తూరిబా పాఠశాలలో విద్యార్థినులకు అవగాహన కల్పించారు. విద్యార్థినులకు ఏదైనా ఆపద వస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలన్నారు. బాగా చదువుకుంటేనే భవిష్యత్ బాగుంటుందని సూచించారు. ఎస్ఓ సుజాత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పామూరు: విద్యార్థినులు అపరిచిత వ్యక్తులకు దూరంగా ఉండాలని ఎస్సై టి.కిశోర్‌బాబు అన్నారు. స్థానిక కేజీబీవీ విద్యాలయంలో ఎస్ఓ కటకం సజన అధ్యక్షతన మంగళవారం సైబర్ నేరాలు, రోడ్డుప్రమాదాలపై, ఇతర అంశాలపై అవగాహన కల్పించారు. విద్యపై ధ్యాస పెట్టి ఉన్నత లక్ష్యసాధన దిశగా ముందుకు సాగాలన్నారు. పాఠశాలలో రాత్రిళ్లు ప్రత్యేక నిఘా ఉంచి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఎస్ఓ సజనకు సూచించారు.

హనుమంతునిపాడు: విద్యార్థినులు సైబర్ నేరాలు, లైంగిక దాడులపై అవగాహన కలిగి ఉండాలని ఎస్సై మాధవరావు అన్నారు. మండలంలోని సీతారాంపురం జిల్లా పరిషత్ పాఠశాలలో అవగాహన కల్పించారు. ఎంఈఓ జి.పెద్దిరాజు, హెచ్ఎం పద్మావతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీఎస్‌పురం(పామూరు): విద్యార్థినులు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని ఎస్సై ఆర్. సుమన్ అన్నారు. స్థానిక కేజీబీవీ విద్యాలయంలో విద్యాలయం ఎస్ఓ షేక్.రేష్మ అధ్యక్షతన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సోషల్‌మీడియాల్లో ఎటువంటి పరిస్థితుల్లో వ్యక్తిగత ఫొటోలు, ఇతరుల మనోభావాలు కించపరిచేలా పోస్టింగులు పెట్టవద్దన్నారు.

కనిగిరి రూరల్: విద్యార్థులు, యువత సైబర్ నేరాలపై అవగాహన కల్గి ఉండాలని ఎస్సై టి.శ్రీరాం అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని విద్యార్థులకు అవగాహన కల్పించారు. మహిళలపై జరుగుతున్న నేరాలు, ఈవ్ టీజింగ్ తదితర అంశాల గురించి వివరించారు.

పొన్నలూరు: విద్యార్థినులు ఆకతాయిలు పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్సై అనుక్ అన్నారు. మండలంలోని చెరువుకొమ్ముపాలెం జెడ్పీ పాఠశాల విద్యార్థులకు మంగళవారం లైంగిక దాడులు, గుడ్ టచ్-బ్యాడ్ టచ్ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై అనుక్ మాట్లాడుతూ విద్యార్థినులు పాఠశాలకు వచ్చి ఇంటికి వెళ్లే క్రమంలో ఎవరైనా ఆకతాయిలు, అపరచిత వ్యక్తులు అసభ్యకరంగా ప్రవర్తిస్తే భయపడకుండా తల్లిదండ్రులకు లేదా పోలీసులకు చెప్పాలన్నారు. బస్సులు, ఆటోల్లో ప్రయాణం చేసేటప్పుడు కొంతమంది కావాలనే తాకడం వంటి పనులు చేస్తుంటారని, ఇలాంటి వాటిని ముందుగానే గుర్తించాలన్నారు. ఉద్దేశపూర్వకంగా తెలిసిన వారు కాని, వేరే వ్యక్తులు కాని ప్రతి రోజు వెంబడిస్తుంటే 100 నంబర్‌కు ఫోన్ చేయాలన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పంట దిగుబడిపై ఫ్యాక్టరీ వ్యర్థాల ప్రభావం రాకుండా చూడండి


రైతులతో మాట్లాడుతున్న ఒంగోలు ఆర్డీఓ లక్ష్మీ ప్రసన్న

సింగరాయకొండ: బింగినపల్లి చెరువులోకి ఫ్యాక్టరీ వ్యర్థాలు వస్తున్నాయని, దీంతో పంట దిగుబడి తగ్గి ఆర్థికంగా నష్టపోతున్నామని రైతులు ఒంగోలు ఆర్డీఓ లక్ష్మీ ప్రసన్నకు విన్నవించారు. బింగినపల్లి చెరువులోకి ఫ్యాక్టరీల వ్యర్థాలు కలుస్తున్నాయని రైతులు ఇచ్చిన వినతిపత్రం మేరకు వాస్తవాలను తెలుసుకునేందుకు మంగళవారం రాత్రి ఒంగోలు ఆర్డీఓ బింగినపల్లి పంచాయతీ కార్యాలయానికి వచ్చి రైతులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల ఇచ్చిన స్టేట్‌మెంట్లు నమోదు చేసుకుని బుధవారం తహశీల్దార్ టి.రవి ఆధ్వర్యంలో వ్యర్థాల నమూనాలు సేకరించి పరిశీలనకు ల్యాబ్‌కు పంపిస్తామన్నారు. ఆ వ్యర్థాలతో పంటలకు ఇబ్బంది అని తేలితే సదరు ఫ్యాక్టరీపై చర్యలు తీసుకుంటామని వివరించారు. తహసీల్దార్ టి. రవి, సర్పంచ్ జెట్టి విజయలక్ష్మి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారి పాల్గొన్నారు.

చిత్రలేఖనంలో అంబవరం విద్యార్థి ప్రతిభ


బహుమతి అందుకుంటున్న అంబవరం విద్యార్థి ప్రవీణ్‌కుమార్

సీఎస్‌పురం(పామూరు): బంగారు బాల్యం పోటీల్లో మండలంలోని అంబవరం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి సత్తా చాటి జిల్లా పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం ఆర్.హనుమంతరావు తెలిపారు. మార్కాపురంలో మంగళవారం జరిగిన కనిగిరి, మార్కాపురం డివిజన్ పోటీల్లో చిత్రలేఖనంలో అంబవరం జెడ్పీహెచ్ఎస్‌కు చెందిన 9వ తరగతి విద్యార్థి జి.ప్రవీణ్‌కుమార్ సత్తా చాటి జిల్లా పోటీలకు ఎంపికయ్యాడు. విద్యార్థికి హెచ్ఎం, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

ముద్దచర్మ వ్యాధికి టీకాలు వేయించాలి


టీకాల కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న జేడీ డాక్టర్ బేబీరాణి

కొండపి: పాడి రైతులు ముద్దచర్మ వ్యాధికి టీకాలు వేయించాలని పశుసంవర్ధక శాఖ జేడీ డాక్టర్ బేబీ రాణి అన్నారు. మండలంలోని అనకర్లపూడి, కట్టవారిపాలెం, ముప్పవరం, కె. ఉప్పలపాడు గ్రామాల్లో నిర్వహిస్తున్న ముద్దచర్మ వ్యాధి బూస్టర్ డోసు కార్యక్రమాన్ని మంగళవారం ఆమె పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జేడీ మాట్లాడుతూ రైతులకు ముద్దచర్మ వ్యాధికి సంబంధించిన విషయాలను గూర్చి వివరించారు. కొండపి మండల సహాయ సంచాలకులు ఎం. రవికుమార్, కె. ఉప్పలపాడు పశువైద్యులు పేరయ్య, జేఆర్వో విజయకుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

పేతురును పరామర్శించిన దద్దాల


పేతురును పరామర్శిస్తున్న దద్దాల నారాయణ

పీసీపల్లి: ఆంధ్రప్రదేశ్ దళిత రైతు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సంక్షేమ సంఘ వ్యవస్థాపక అధ్యక్షుడు గుంటగాని పేతురును వైఎస్సార్ సీపీ నియోజకవర్గ దద్దాల నారాయణ యాదవ్ మంగళవారం పరామర్శించారు. పేతురు ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ సందర్భంగా ఆయన్ను పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మండల కన్వీనర్ గోపవరపు బొరారెడ్డి, జెడ్పీటీసీ ఓకేరెడ్డి, వెంకటరత్నం, చింతకుంపల్లి ఎంపీటీసీ భూమిరెడ్డి, కొండారెడ్డి, ఎంపీటీసీ చెరుకూరి ప్రసన్న భాస్కర్, గుడిపాడిపల్లి ఎంపీటీసీ నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు ఆదినారాయణరెడ్డి తదితరులు ఉన్నారు.

బీసీ హాస్టల్ తనిఖీ


విద్యార్థులతో మాట్లాడుతున్న ఏబీసీ డబ్ల్యూఓ జబ్బార్

కనిగిరి రూరల్: ' సమస్యలతో విద్యార్థుల సహవాసం' అనే శీర్షికతో హాస్టల్ విద్యార్థుల సమస్యలపై సాక్షిలో వచ్చిన కథనానికి అధికారులు స్పందించారు. సహాయ సాంఘిక సంక్షేమ శాఖ అధికారి ఎస్‌కే జబ్బార్ మంగళవారం బీసీ హాస్టల్‌ను తనిఖీ చేశారు. ఏబీసీడబ్ల్యూఓ జబ్బార్ విద్యార్థులతో మాట్లాడారు. హాస్టల్‌లో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్విచ్ బోర్డులు, ఫ్యాన్లు మరమ్మతులకు తక్షణ చర్యలకు వెల్ఫేర్ అధికారి మాల్యాద్రిని ఆదేశించారు. విద్యార్థులకు మెనూ కచ్చితంగా పాటించాలన్నారు. ఏ ఒక్క విద్యార్థి నుంచి ఫిర్యాదు వచ్చినా ఉపేక్షించేది లేదని, కఠిన చర్యలు ఉంటాయన్నారు. అనంతరం రికార్డులను పరిశీలించారు.

సాక్షి ఎఫెక్ట్..

అంతర పంటలతో అధిక లాభాలు

పొన్నలూరు: రైతులు ఒకే పంటను సాగుచేసి నష్టపోకుండా అంతర పంటలైన మినుము, పెసర, జొన్న వంటి పంటలు సాగు చేసి అధిక లాభాలు పొందాలని సింగరాయకొండ వ్యవసాయ సహాయ సంచాలకురాలు నిర్మలాకుమారి అన్నారు. పొన్నలూరులో మంగళవారం పొలం పిలుస్తోంది నిర్వహించి పలు వ్యవసాయ అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మినుము పంటలో సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి రైతు ఈ-పంట నమోదును, అలాగే ఇన్సూరెన్స్ నగదు చెల్లించి పంటల బీమాను చేయించుకోవాలన్నారు. శనగ విత్తనాల కోసం రైతు సేవా కేంద్రంలో తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. ఏఓ పూర్ణచంద్రరావు, ఎంపీఈఓ సబీహా, రైతులు పాల్గొన్నారు.